RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 118 పేజీలు - 06 వెల - 02/- శనివారం 22 మార్చి 2025



## మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

- ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు
- నాబార్డ్ చైర్మన్‌ను కోరిన సిఎం రేవంత్

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి21:** మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ చైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో

## రాజకీయ లబ్ధికోసమే హిందీ వివాదం

- హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు
- తమిళంలో మెడికల్ , ఇంజనీరింగ్ విద్య మాలక్ష్యం
- కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి
- ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు
- రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి



**అక్షర వేదం/న్యూఢిల్లీ,మార్చి21:** రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తున్నాయి. దేశంలోని అన్ని భాషలూ

వివరాలు 2లో

## బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు

- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు



**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి21:** బడ్జెట్‌పై చర్చ సందర్భంగా విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లతో అసెంబ్లీ దద్దరిల్లింది. బడ్జెట్ చర్చలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై అధికార పార్టీ సభ్యులు ఘాటుగా సమర్పించారు. సిఎం భాషపై హరీష్ రావు ప్రతి విమర్శలు చేశారు. దీంతో సభలో లేని నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాదరావు సూచించారు.

వివరాలు 2లో

## హనీట్రాప్ వ్యవహారంపై దుమారం

- కర్నాటక అసెంబ్లీలో వాడీవేడి చర్చ
- సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్
- 18మంది బిజెపి ఎమ్మెల్యేలపై ఆరు నెలల సస్పెన్షన్




## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు

- ఆ రెండు పార్టీలకు ఓట్లు.. సీట్లే ముఖ్యం : కేటీఆర్




**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి21:** బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి స్వప్రయోజనాలే ముఖ్యమని.. ఎన్నడూ రాష్ట్ర ప్రజల ప్రయోజాల గురించి పట్టించుకున్న పాపానపోలేదని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ప్రజల గురించి ఆలోచిస్తే ఈపాటికే ఇంకా ఎంతో అభివృద్ధి సాధించేవారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యమని ఆ రెండు పార్టీలకు తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధి, ఆకాంక్షలు పట్టవని విమర్శించారు. ఆ పార్టీల ప్రజాప్రతినిధులు కొత్త పరిశ్రమలు కావాలని అడగరని, ఉన్న పరిశ్రమలను ఉంచాలని కోరరని

వివరాలు 2లో

## తెలంగాణలో వడగళ్ల వానలు

- వాతావరణ కేంద్రం హెచ్చరిక
- పలు జిల్లాల్లో వడగళ్ల వానలు




**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి21:** తెలంగాణలోని పలు చోట్ల ఉరుములు మెరుపులు, వడగళ్లతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది.

వివరాలు 2లో

## 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు

- బెట్టింగ్ ప్రమోషన్‌లో దూకుడుపెంచిన పోలీసులు
- 108 బెట్టింగ్ యాప్స్ బ్లాక్




## ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి21:** రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది మొత్తం 11,547 పాఠశాలల నుంచి 5.09 లక్షల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,650 సెంటర్లు ఏర్పాటుచేశారు. 25 మంది విద్యార్థులకు ఒకరి చొప్పున 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా విద్యార్థులను పరీక్షలకు అనుమతించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.





## మూసీ ప్రక్షాళనకు నిధుల విడుదల చేయండి: ఈటెల

**అక్షర వేదం/న్యూఢిల్లీ,మార్చి21:** మూసీ ప్రక్షాళన, మురుగునీటి శుద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. పార్లమెంట్ లో మాట్లాడిన ఆయన.. శుభ్రమైన తాగునీటి కోసం తెలంగాణకు నిధులు

వివరాలు 2లో

## ఉగాది నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం



**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి21:** రాష్ట్రంలోని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు

వివరాలు 2లో

## మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, తూకానికి అమ్మే పనిలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉన్నాయని మండిపడ్డారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరని, ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరని ధ్వజమెత్తారు. అందుకే మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదన్నారు. 'బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరు... ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరు. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ నోరు తెరిచి దీని గురించి మాట్లాడరు. కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ ఈ అన్యాయాన్ని ప్రశ్నించరని నిలదీశారు. ఈ కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యం. తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు ఈ పార్టీలకు పట్టవు.' అని కేటీఆర్ విమర్శించారు.

## ఉగాది నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరా లను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తా మని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భా విస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## బెట్టింగ్ యాప్ కేసు కొట్టేయండి: శ్యామల

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి21:** బెట్టింగ్ యాప్‌ల కేసులో యాంకర్ శ్యామల తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బెట్టింగ్ యాప్ కేసులో తనపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను క్వాష్ చేయాలని పిటిషన్ వేశారు. దీనిపై కోర్టులో విచారణ జరగనుంది. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినందుకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో శ్యామలపై కేసు నమోదైన విషయం తెలిసిందే. సామాజిక మాధ్యమాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో టీ-వీ యాంకర్ విష్ణుప్రియ, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ రీతూచౌదరిలను పంజాగుట్ట పోలీసులు నిన్న సుదీర్ఘంగా విచారించిన విషయం తెలిసిందే.



## రాజకీయ లబ్ధికోసమే హిందీ వివాదం

(మొదటి పేజీ తరువాయి)

దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు. భాష పేరిట విభజన తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలేవీ ఫలించవన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు- చేసిందని చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ.. ఇలా అన్ని భాషలనూ ప్రాచుర్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇకపోతే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు-న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటు-న్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టు-బడులు పెరిగాయన్నారు. ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ.1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశామని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడించారు.

## హనీట్రాప్ వ్యవహారంపై దుమారం

- కర్నాటక అసెంబ్లీలో వాడీవేడి చర్చ
- సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్
- 18మంది బిజెపి ఎమ్మెల్యేలపై ఆరు నెలల సస్పెన్షన్

**అక్షర వేదం/బెంగళూరు,మార్చి 21:** కర్ణాటకలో మంత్రులు సహా అనేక మంది ముఖ్యనేతలే లక్ష్యంగా కొనసాగుతోన్న 'హనీ ట్రాప్'వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. జాతీయ స్థాయి నేతలు సహా 48 మంది రాజకీయ నాయకులు ఇందులో బాధితులుగా ఉన్నారంటూ ఓ మంత్రి చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. దీనిపై శుక్రవారం కర్ణాటక అసెంబ్లీ దద్దరిల్లింది. సమావేశాల వేళ ప్రతిపక్ష భాజపా నేతలు ఈ అంశాన్ని లేవనెత్తడంతో తీవ్ర గందరగోళ వాతావరణం నెలకొంది. దాంతో సభా కార్యక్రమాలకు అడ్డుపడిన 18 మంది భాజపా ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధిస్తూ తీర్మానం చేశారు. ఆరు నెలల పాటు వారిపై సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు స్పీకర్ వెల్లడించారు. సస్పెన్షన్ ఉత్తర్వుల ప్రకారం.. వేటుకు గురైన సభ్యులు అసెంబ్లీ హాల్, లాబీ, గ్యాలరీలోకి ప్రవేశించకూడదు. వారు ఏ స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో పాల్గొనకూడదు. అసెంబ్లీ ఎజెండాలో వారి పేర్లతో ఎలాంటి అంశం లిస్ట్ కాకూడదు. ఈ సమయంలో వారికి రోజూవారీ భత్యాలు కూడా అందవు. ఇక సస్పెండైన ఎమ్మెల్యేలను మార్షల్స్ బలవంతంగా బయటకు తరలించారు. దీనిపై బిజెపి తీవ్రంగా స్పందించింది. విచారణ కోరితే సస్పెన్షన్ వేటు వేయడం, అదికూడా ఆరునెలలు వేయడం దారుణమన్నారు.



సిద్దరామయ్య నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం నిజాలు దాస్తోందని విమర్శించారు. సంచలనంగా మారిన 'హనీ ట్రాప్' వ్యవహారాన్ని శుక్రవారం సభలో భాజపా నేతలు లేవనెత్తారు. దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ.. స్పీకర్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. భాజపా నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై.. దర్యాప్తు ప్రారంభమైతే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు- తేలినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన అనేకమంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకు పోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీవల అసెంబ్లీలో పేర్కొనడం తీవ్ర చర్చనీయాం శమైంది. తనకు తెలిసినంతవరకు కనీసం 48 మంది ఇందులో బాధితులుగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదన్నారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు ఈ బాధితుల్లో ఉన్నారన్నారు. అంతకుముందు ఇదే అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ.. ఒక మంత్రిపై రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనన్నారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది వీటిని వాడుకుంటున్నారని పేర్కొన్నారు.


## తెలంగాణలో వడగళ్ల వానలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం కొన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా వేసింది. కాకపోతే, ఈదురు గాలులు మాత్రం గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉండడంతో పాటు- క్రమంగా పెరిగే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇకపోతే ఎండలు మండిపోతున్న వేళ తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షం అకాల కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్‌లలో పలుచోట్ల వర్షం కురవగా.. మరికొన్నిచోట్ల వడగళ్లతో పడిన వానలకు పంటలు దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లిలోని వాడి గ్రామంలో వడగళ్ల వానకు వరిధాన్యం నేలరాలింది. మెదక్ పట్టణంలోని జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగు పడింది. దీంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసమైంది. ఆ సమయంలో మనుషులు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. కరీంనగర్‌లోని చొప్పదండి మార్కెట్లో మొక్కజొన్న తడిసిపోయింది. మెదక్ పట్టణం, మెదక్, పాపన్నపేట మండలాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మామిడికాయలు నేలరాలాయి. సిద్దిపేట జిల్లాలో దుబ్బాక, మిర్దొడ్డి, తొగుట మండలాల్లో వర్షం కురిసింది.

## 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు

- బెట్టింగ్ ప్రమోషన్‌లో దూకుడుపెంచిన పోలీసులు
- 108 బెట్టింగ్ యాప్స్ బ్లాక్




**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి21:** తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలతో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంలో పోలీసులు దూకుడుగా ముందుకెళ్తున్నారు. బెట్టింగ్ యాప్స్ యజమానులే టార్గెట్‌గా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే బెట్టింగ్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న బాధితుల వివరాలు సేకరించారు. బెట్టింగ్ ఊబిలో చిక్కుకుని ఒక్క ఏడాదిలో 15 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. తెలంగాణ వ్యాప్తంగా 15 కేసులు నమోదు చేశారు. ఆయా బెట్టింగ్ యాప్స్ గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు, ప్రమోటర్లను నిందితులుగా చేర్చనున్నారు. అయితే బెట్టింగ్ యాప్స్ కేసులపై పోలీస్‌శాఖ లీగల్ ఒపీనియన్‌కు వెళ్లబోతుంది. స్కిల్ బేస్డ్ గేమ్స్‌కి మాత్రమే ప్రకటనలు చేశామంటున్నారు విజయ్, రానా. అయితే సెలబ్రిటీల నుంచి కీలక అంశాలు రాబట్టిన పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులపైన ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకు 108 అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లు బ్లాక్ చేశారు. మరో 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు ఇచ్చారు. బెట్టింగ్ వెబ్‌సైట్లు తెలంగాణలో యాక్సెస్ కాకుండా. జియో-ఫెన్సింగ్ టెక్నాలజీతో చర్యలు తీసుకుంటోంది. కాగా బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ఇప్పటికే విష్ణుప్రియ, రీతూచౌదరి, తేస్టీ తేజ, కిరణ్‌గౌడ్‌లను పోలీసులు విచారించారు. శ్యామల, అజయ్ సన్నీ, సుప్రీత, సన్నీ సుధీర్‌లను విచారణ కోసం సంప్రదించగా వారి ఫోన్లు స్విచాఫ్ వచ్చినట్లు సమాచారం. అలాగే మరికొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు కూడా ఇంకా అందుబాటులోకి రాలేదని తెలుస్తోంది. విచారణ భయంతో హర్షసాయి, ఇమ్రాన్, భయ్యా సన్నీయాదవ్‌లు పరారీలో ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌తో సినీనటులు, ఇన్‌ఫ్లూయెన్సర్లు భారీగా లబ్ధి పొందారని, అసలు వారికి ఏయే మార్గాల్లో డబ్బు వచ్చిందని పోలీసులు ఆరా తీస్తున్నారు.

## మూసీ ప్రక్షాళనకు నిధుల విడుదల చేయండి: ఈటెల

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో పట్టణీకరణ వేగంగా పెరిగిపోతుండటంతో.. నీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇక, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత మౌలిక సదుపాయాలు, సేవలను అందించడంలో ఇబ్బంది పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ సవాళ్లను గుర్తించి కేంద్రం స్మార్ట్ సిటీ-స్, అమృత్ పథకాల కింద నిధులు ఇవ్వడం ఎంతో ప్రశంసనీయమైందన్నారు.

## బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

ఒకానొక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం దారుణమని మంత్రి శ్రీధర్ బాబు ఎదురుదాడి చేశారు. బిఆర్ఎస్ హయాంలో తమకు కనీసం ఐదు నిముషాలు కూడా మాట్లాడనిచ్చేవారు కాదని, ఇప్పటికే హరీష్ రావు రెండుగంటలకు పైగా మాట్లాడారని అన్నారు. సభా నాయకుడిని పట్టుకొని అజ్ఞానం అని మాట్లాడడం సరికాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హితువు పలికారు. కాంగ్రెస్ వారికి బుద్ధిమాంద్యం ఉందని మాట్లాడడం సరికాదని, విజ్ఞులైతే స్పీకర్ చెప్పింది విని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై శాసన సభలో సాధారణ చర్చ సందర్భంగా హరీష్ రావుకు భట్టి కౌంటర్ ఇచ్చారు. 'సభాపతితో కూడా వాగ్వాదం చేయడం సరికాదు, మాకు బుద్ధి ఉందో మీకు ఉందో లెక్కలు వేసుకుని చెబుతాం, సభా నాయకుడు, ప్రభుత్వ పెద్దల గురించి సరైన భాష వాడాలని సూచించారు. బడ్జెట్ పరిధి దాటి అడ్డగోలుగా మాట్లాడడం సబబుకాదని భట్టి హెచ్చరించారు. ఇకపోతే అదేపనిగా కెసిఆర్‌ను విమర్శించడం మాని పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు అన్నారు. భారాస హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.4.22 లక్షల కోట్లు అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని పదే పదే చెప్పవద్దని.. భారాసపై కోపంతో అప్పుల లెక్క ఎక్కువ చేసి చూపొద్దని కోరారు. ఇది అవాస్తవిక బడ్జెట్.. గాలి మేడల బడ్జెట్ అని తీవ్రంగా విమర్శించారు.కృష్ణా నదీ జలాలపై ఈ బడ్జెట్‌లోనే చర్చ పెట్టాలి. మీ నిర్వాకం వల్ల ఈ ఏడాది 34 శాతం వాడాల్సిన నీళ్లలో.. 24 శాతమే వాడారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంటలు ఎండుతున్నాయి. నీటిని రాబట్టడంలో ప్రభుత్వం ఎలా విఫలమైందో చర్చించాలి. తెలంగాణకు వరంగా ఉన్న సెక్షన్3ని భారాస సాధించింది. ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలి. తెలంగాణకు న్యాయబద్ధమైన 575 టీ-ఎంసీలను రాబట్టాలని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అప్పు రూ.8.6 లక్షల కోట్లు-గా ఉందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. రోజుకు రూ.1700 కోట్లకుపైగా కాంగ్రెస్ సర్కారు అప్పు చేస్తోందని విమర్శించారు. బడ్జెట్‌పై శాసనసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిమిషానికి రూ.కోటికిపైగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తోంది. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ.2.27 లక్షలుగా ఉంది. పెద్ద ఎత్తున రుణాలుంటే తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలి. యూపీఏ కంటే ఎన్డీఏ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పెరిగాయి. యూపీఏ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 32 శాతం వాటా ఉండేది. అప్పుడు కేంద్ర పన్నుల్లో వాటా 2-3 శాతం కూడా పెంచలేదు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర పన్నుల్లో వాటా 10 శాతం పెంచి 42 శాతం చేశారు. పన్నుల్లో వాటా పెంచాక కూడా కేంద్రాన్ని విమర్శించడం సరికాదని ఆయన అన్నారు.

## కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో పల్టీ

- 17మందికి గాయాలు.. 5గురి పరిస్థితి విషమం

**అక్షర వేదం/మహబూబాబాద్, మార్చి21:** కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తాకొట్టడంతో 17మందికి గాయాలైన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం కూలీలతో వెళ్తున్న ఆటోను పెద్దనాగారం స్టేజి సమీపంలో ఓ లారీ ఢీకొట్టింది. దీంతో 17 మంది గాయపడ్డారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండగా, మరో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే... తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన 14 మంది, ఫతేపుర గ్రామానికి చెందిన ముగ్గురు మొత్తం 17 మంది మహిళా కూలీలు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలంలో మిర్చి ఏరడానికి ఆటోలో వెళు తున్నారు. ఈ క్రమంలో పెద్దనాగారం స్టేజీ సమీపంలోని ఇటుకల బట్టి వద్ద ఎదురుగా వస్తున్న లారీ.. ఆటోను ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన ఆటో రోడ్డు పక్కన ఉన్న ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లింది. అందులో ఉన్నవారంతా చెల్లాచెదురుగా పడిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మూడు అంబులెన్సుల్లో మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. వారిలో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు.





# షిటీం అవగాహన సదస్సు

**అక్షర వేదం/మంథని:** రామగుండం సి.పి ఆదేశాల మేరకు, మంథని లోని అలోక్ హై స్కూల్ లో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. షీటీం ఇంచార్జ్ SI లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని చెప్పారు ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. షీ టీమ్ సభ్యులు స్నేహలత, మౌనిక, సురేష్ మరియు ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ అవిష్కరణ సప్తాహ్



**అక్షర వేదం/మంథని:** రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహ్ లోభాగంగా ఈరోజు 8, 9వ తరగతి విద్యార్థులను (86మంది) క్షేత్ర పర్యటనకు తీసుకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు గోపాల్ పూర్, బిట్టుపల్లి, న్యూ రచ్చపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న వరి ,పత్తి , దోస, బెండ, మామిడి తోటలను సందర్శించి నీటిపారుదల విధానాలు ముఖ్యంగా డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులను, చెరువు ద్వారా, కాలువల ద్వారా నీటిపారుదల పద్ధతులను తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా గొర్రెల పెంపకం, కోళ్ల ఫామ్ సందర్శించి అక్కడ అమలవుతున్న పెంపకం విధానాలను విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎన్ శైలజ, దొంతుల కుమార్, కొమరోజు శ్రీనివాస్, శ్రీకాంత్ ,శంకరయ్య, విజయ్ కుమార్, పద్మ పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పి.టి.శ్రీనివాస రావు



**అక్షర వేదం/గద్వాల:** నేటి నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాస రావు ఐపీఎస్ జిల్లా కేంద్రంలోని పరీక్షలు జరుగుతున్న విశ్వేశ్వరయ్య మెమోరియల్ హైస్కూల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కేంద్రాలను సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఎక్కడ కూడా ఏలాంటి లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం అని పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు అలాగే పరీక్షా కేంద్రాలలోనికి సెల్ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని దగ్గర్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు ఇంటర్నెట్ సెంటర్లను పరీక్ష పూర్తి అయ్యేంతవరకు మూసి ఉంచే విధంగా సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు జిల్లా ఎస్పితో పాటు డి.ఎస్పి.వై.మోగిలయ్య పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ ఉన్నారు జిల్లా పోలీస్ కార్యాలయం జోగులాంబ గద్వాల్ జిల్లా



# అధికారులకు త్రాగు నీటిపై శ్రీధర్ బాబు సూచనలు



**అక్షర వేదం/మంథని:** వేసవికాలం నియోజక వర్గంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని, అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నీటి సమస్యరాకుండా చూడాలని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూవేసవిని దృష్టిలో ఉంచుకొని కాటారం, భూపాలపల్లి డివిజన్లలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలో 30 బోర్లు నిర్మానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అవసరం ఉన్న గ్రామాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. కాటారం సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్స్ లో మినీ స్టేడియం, చిల్డ్రన్ పార్కు నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాలని తెలిపారు. నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామాలలో సోలార్ పవర్ ద్వారా నీటి మోటార్ల ఏర్పాటుకు ప్రతి పాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. సి.ఆర్.ఆర్ ద్వారా ఉట్ల పోచమ్మ ,దామర కుంట నుండి మానేరుకువెళ్ళే రోడ్డు ఒడుపులవంచ గ్రామాలలో నాలుగు రోడ్లనిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని వాటి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని స్పష్టం చేశారు. ఏ.సి.డి.పి నిధుల ద్వారా నిర్మాణంలో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాటరం సబ్ డివిజన్ కేంద్రంలో మంజూరు చేసిన కూరగాయల మార్కెట్, కమ్యూనిటీ హాలు నిర్మాణాలను టెండర్లను పిలిచి పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. కాటారం సబ్ డివిజన్ కు అంబులెన్సు, వైకుంఠ రథాలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. కాటారం సబ్ డివిజన్ కేంద్రం, మహదేవ్ పూర్ మండల కేంద్రాల్లో ఆర్.టి.సి బస్టాండ్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు పంపాలని ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని చెరువుల నిర్మాణం పనులు భూసేకరణ త్వరిత గతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇసుక లారీల వల్ల రోడ్డు ప్రమాదాలుజరుగుతున్నా యని, ఇసుక లారీలు అతి వేగాన్ని నిర్మూలించాలని విడియో కెమెరాలు,స్పీడ్ గన్స్,ప్రత్యేక చెక్ పోస్టులు ,పార్కింగ్ ఏరియలు ఏర్పాటు చేయాలని లారీలు రోడ్డు పై ఓవర్ టేకింగ్ చేయకుండా చూడాలని తనిఖీలు చేపట్టాలని టీజీఎంఐడిసి అధికారులతో కోఆర్డినేషన్ తో ఏరోజు పర్మిషన్ ఇచ్చిన లారీలను ఆ రోజు మాత్రమే పార్కింగ్ లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రహదారి పై రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని పోలీస్ శాఖ వారికి ఆదేశించారు. సరస్వతి పుష్కరాలు గురించి మాట్లాడుతూ భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఏర్పాట్లను వేగవంతం చేయాలని నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం నాణ్యత పాటిస్తూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పుష్కరాల సమయానికి అందుబాటులోకి తేవాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారుఈ సమావేశంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ అయితా ప్రకాశ్ రెడ్డి, ఎస్పీ కిరణ్ ఖరె, సబ్ కలెక్టర్ మయంక్ సింగ్, డిఆర్డిఓ నరేష్, డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి నూతన ఓసీపిల పనులు ప్రారంభించండి: ఐఎన్టియుసి



**అక్షరవేదం/గోదావరిఖని: మార్చి 21:** ఎల్లందు జెకే ఓసీ, కొత్తగూడెం జికే ఓసీకి సంబంధించిన అనుమతుల ఆలస్యాన్ని వెంటనే పరిష్కరించాలని శుక్రవారం సింగరేణి సంస్థ సీ%డ%ఎండీ బలరాం నాయక్ ని సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ కలిసి కోరారు. బొగ్గు ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల కెటిపిఎస్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం పడుతుందని, రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత పనులను వేగవంతం చేయాలని కోరారు. అదేవిధంగా జైపూర్‌లో 800మెగావాట్ల అదనపు విద్యుత్ ప్లాంట్‌ను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర కోల్ సెక్రటరీతో ఇప్పటికే చర్చలు జరిపినట్టు తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన సింగరేణి సీఎండీ, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఐఎన్టియుసి సింగరేణి జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# సింగరేణి మారుపేర్ల సమస్య పరిష్కరిస్తా: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**అక్షరవేదం/గోదావరిఖని: మార్చి21:** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, రామగుండం నియోజకవర్గ సమస్యలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. సింగరేణి కార్మికుల సమస్యలు, మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసులు, రామగుండం పారిశ్రామికాభివృద్ధి, పట్టణ ప్రగతి, రోడ్లు, డ్రైనేజీ, గృహ నిర్మాణం, విద్య, ఆరోగ్య సేవల విస్తరణ వంటి ముఖ్య అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించాలని ఎమ్మెల్యే నిర్ణయించారు. రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అసెంబ్లీలో చర్చలు జరపడం, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.

# మారుపేరుల సమస్య పరిష్కరించి ఉద్యోగాలు కల్పించండి




**అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 21:** సింగరేణిలో విజిలెన్స్ పేరుతో మారుపేర్ల సమస్య పరిష్కారం కాక బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మా తండ్రులు సింగరేణికి మూడు దశాబ్దాల పాటు సేవలు అందించారని, అలాంటి అప్పుడు లేని విజిలెన్స్ నిబంధనలు కారుణ్య నియామకం ద్వారా దిగిపోయిన తర్వాత మారుపేర్ల సమస్య విజిలెన్స్ పేరుతో మానసిక శోభకు గురి చేస్తున్నారని సింగరేణి కార్మిక సంఘాలు గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను కలిసి మా గోడ్ విన్నవించుకుందామని గత నెలలో సింగరేణి యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశం మేరకు ప్రత్యేక కమిటీని నియమించి తద్వార మీ సమస్యకు పరిష్కారం చేస్తామని తెలిపారని, ఇంతవరకు ఎలాంటి ఆశాజనక పరిస్థితి కనబడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తల్లూరు బాధితుల నుండి కూడా బలవర్మరణానికి పాల్పడ్డారని, అలాంటి పరిస్థితులు ఏర్పడకుండా ప్రభుత్వం, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మా సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా అసెంబ్లీలో ప్రస్తావించి మాకు న్యాయం జరిగేలా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యేను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వి సంతోష్, డి కొమరమ్మ, ఈ రాజేష్, పొన్నం వెంకటేష్, పుట్ట సత్యం, టి శ్రీనివాస్, జిల్లాల శ్రావణ్, రామిల్ల సందీప్, లక్క శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి గోస కాదు.. పార్టీలో పదవుల కోసం యాత్ర..!

- **అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు: ఎన్ఎస్యుఐ, యూత్ కాంగ్రెస్**



**అక్షరవేదం/గోదావరిఖని: మార్చి 21:** రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీలో వారి పదవులు కాపాడుకునేందుకు గోదారి గోస యాత్ర చేస్తున్నారని ఎన్ఎస్ యుఐ నాయకులు మెంటం ఉదయరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు తౌటం సతీష్ ఆరోపించారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, గోదావరి ఎండిపోవడం కాదు కాలేశ్వరం ప్రాజెక్టు డిజైనింగ్ లో లోపంతో వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ప్రజలకు నష్టం చేశారని పూర్తి వివరాలతో చర్చకు వస్తే మాట్లాడేందుకు మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అలాగే రామగుండంలో జరిగే అభివృద్ధిపై కానీ గత బిఆర్ఎస్ పాలనలో రామగుండంలో జరిగిన అభివృద్ధిపై కానీ చర్చించేందుకు పూర్తి ఆధారాలతో రావాలని అర్ధరహిత ఆరోపణలు ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు ధూళికట్ట సతీష్, భైరిమళ్ళ రాజ్ కుమార్, దుర్గాప్రసాద్, ఈగ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐని వెంటనే సస్పెండ్ చేయాలి..

- **ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం**
- **మానసిక పరిస్థితి బాగులేని సీఐ బాధితుల పక్షాన ఏం న్యాయం చేస్తాడు.**
- **వరుస ఘటనలు జరుగుతున్న అధికారులు పట్టించుకోరా ..**



**అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 21:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని గోదావరిఖని వన్ టౌన్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ.. బాధితుల పక్షాన సమస్య ఉందని సీఐ దృష్టికి తీసుకెళ్తే సమస్యను పరిష్కరించకుండా అసభ్యకరమైన పదజాలంతో తిడుతూ, నువ్వు ఎవడు, నువ్వు ఎందుకు వచ్చావు, నీ సమస్యనా, నీకు ఏం అవసరం, సమస్యను పరిష్కరించం ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ, అతనిని గెంటేయండి అంటూ, నా అసలైన రూపం నీకు తెలువదు అంటూ హెచ్చరిస్తూ, బాధితుల సమస్యలను పరిష్కరించని, ఇష్టానుసారంగా ప్రవర్తించే సీఐ ని వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. మొన్నటికి మొన్న బిఆర్ఎస్ మహిళా కార్పొరేటర్స్ నాయకులపై, యువ న్యాయవాదిపై, దురుసుగా ప్రవర్తించిన ఘటన మరువకముందే మళ్లీ ఇలాంటి సంఘటనలే పునరావృత్తం చేస్తున్నాడని, బాధితుల సమస్యలను పరిష్కరించకుండా బెదిరింపులే తన లక్ష్యంగా పెట్టుకొని, బాధితుల పక్షాన వెళ్ళిన ప్రతి ఒక్కరితో దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఆయన వాపోయారు. బాధితులతో సరిగ్గా మాట్లాడని, మానసిక పరిస్థితి బాగులేని సీఐని సైకాలజిస్ట్ కి చూపించాలని, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఎచ్.ఓ కి సిఐ అనర్హుడని ఆయన అన్నారు. బాధితుల పక్షాన వెళ్లిన ప్రతి ఒక్కరితో అసభ్యకరమైన పదజాలంతో,దురుసుగా ప్రవర్తిస్తున్న సిఐ పై రామగుండం సిపి, గోదావరిఖని ఏసీపి లు తక్షణమే చర్యలు తీసుకోని, సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి శనిగారపు చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, ధనాల ఉదయ్, సాంగే రాహుల్ పాల్గొన్నారు.

# వివాహిత అదృశ్యం

- **యాదగిరిగుట్టకు వెళ్లి వస్తానని చెప్పిన వివాహిత**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, బోడుప్పల్, మార్చి 21:** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే పరుశురాం ఏడు సంవత్సరాల క్రితం బోడుప్పల్ కి వలస వచ్చి తన కుటుంబంతో సిద్ధి వినాయక నగర్ లో నివసిస్తున్నాడు. బుధవారం నాడు ఎప్పటిలాగే పరశురాం పనికి వెళ్లి తిరిగి ఇంటికి రాగా తన భార్య సౌజన్య (23) కనిపించలేదని, వెంటనే ఫోన్ చేయగా యాదగిరిగుట్టకు వెళ్లి వస్తానని చెప్పిందన్నాడు తిరిగి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తుందని మేడిపల్లి పోలీస్ స్టేషన్లో భర్త ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సిఐ గోవింద్ రెడ్డి తెలిపారు.

# కుక్కల దాడిలో మరణించిన గొర్లకు ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందేలా కృషి చేస్తాము

**● అఖిల భారత యాదవ్ మహాసభ**

**జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్**



**అక్షర వేదం/కోరుట్ల మార్చి 21:** మెట్ పల్లి మండలం వెంపేట్ గ్రా మానికి చెందిన రాచర్ల అంజయ్య యాదవ్ కు చెందిన 22 గొర్లు ప్ర మాద వశాత్తు కు క్కల దాడిలో మ రణించడం దురదృ ష్టకరమనీ మరణించిన గొర్లకు సుమారు రెండు లక్షల నుండి మూడు లక్షల మేర కు నష్టం జరిగిందని మరణించిన గొర్ల కు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి నష్ట పరిహారం అందేలా తమ వంతు కృషి చేస్తామని అన్నారు. యాదవులకు ఏ ఆపద వచ్చిన వంద సంవత్సరాల చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ్ మహా సభ అండగా ఉంటుందని ధైర్యంగా ఉం డాలని చెప్పడం జరిగింది. ఈకార్య క్ర మంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ గోరు మంతుల ప్రవీణ్, జిల్లా యూత్ కార్య దర్శి మహేష్ యాదవ్, ఇబ్రహీంపట్నం మండల అధ్య క్షులు రెబ్బస్ మధు యా దవ్,ముక్కెర శ్రీనివాస్ యాదవ్, వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ గ్రామాన యాదవులను చైతన్య పరిచి హక్కులు సాదించుకోవడమే లక్ష్యం

**● యాదవ సంఘం అడహాక్ కమిటీ**

**జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవే ని మల్లేష్ యాదవ్**



**అక్షర వేదం/కోరుట్ల మార్చి 21:** జగిత్యాల జిల్లాలో గ్రామ గ్రామాన యాదవులను చైతన్య పరిచి యాదవులకు చెందాల్సిన హక్కులను సాదించుకోవడమే లక్ష్యంగా ముం దుకు సాగుతామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్య క్షుడుగనవేని మల్లేష్ యాదవ్ అ న్నారుశుక్రవారం కథలాపూర్ మం డలం తకళ్ళపల్లి గ్రామంలో గ్రామ యాదవ సంఘ సమావేశం నిర్వ హించి సభ్యత్వాల నమోదు ద్వార సంఘ బలోపేతం యాదవుల సమ స్యల పరిష్కారం జనాభా ప్రాతి ప దికన యాదవులకు న్యాయంగా ద క్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించి పలు నిర్ణయా లు తీసుకున్నారు. అనంతరం తక ళ్ల పల్లి గ్రామ యాదవ సంఘ స భ్యులు మొత్తం 82 మంది సభ్య త్వం తీసుకోగ వారికి జిల్లా కార్యవ ర్గ సభ్యుడు కల్లూరి దేవయ్య యా దవ్ , ఇంచార్జిలు బర్ల మధు యాద వ్అరికంటి సాగర్ యాదవ్ లతో కలిసి సభ్యత్వ రసీదులని అందిం చిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లే ష్ యాదవ్ ప్రస్తుత ఇంచార్జి లతో పాటు కథలాపూర్ మండల నూత న ఇంచార్జిలు గా బర్రె మధు యాద వ్ , కసాడి గంగాధర్ యాదవ్ లని నియమించారు. ఈ కార్యక్ర మంలోయాదవ సంఘ సభ్యులుసంఘ మహేష్ యాదవ్, బర్రె లాలయ్య యాదవ్, మహేందర్ యాదవ్, కొ మురయ్య యాదవ్, బైకం మల్లే శం,బర్రె మహేష్ యాదవ్, గంగా రాం యాదవ్,సంఘ మధు సుధన్ యాదవ్,బర్రె మధు యాదవ్, జ లందర్ యాదవ్, కసాడి అశోక్ యాదవ్, బర్రె రాజేందర్ యాదవ్, అంగ మల్లయ్య యాదవ్, కాసాడి గంగారాం యాదవ్ లంబాడి ఆనం ద్ యాదవ్,రమా యాదవ్, సుమ లత యాదవ్, అంజమ్మ యాదవ్, పద్మ యాదవ్ లక్ష్మి యాదవ్ సం ఘ సభ్యులు పాల్గొన్నారు..

# మహిళల భద్రత కొరకే పోలీస్ షి.టీమ్స్.జోగులాంబ గద్వాల పోలీస్ ఏలాంటి వేదింపులకు గురైన 8712670312 కాల్ చేయండి

**● విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యం**

**షీ.టీం.అవగాహన కార్యక్రమంలో డి.ఎస్పి.వై. మోగిలయ్య**

**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి:** మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే షి.టీమ్ నం 8712670312 కు కాల్ చేసి సమచారం అందిస్తే వేధించే వారీనీ షి.టీమ్ బృందాలు భరతం పడతాయాని మరియు సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామనీ డి.ఎస్పి.వై మోగిలయ్య అన్నారు శుక్రవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గోనుపాడు నందు జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు షి.టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి డీ.ఎస్పి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా డి.ఎస్పి మాట్లాడుతూ షి.టీం సేవల గురించి వేదింపులకు గురై నప్పుడు షి.టీం.ను సంప్రదించాల్సిన ఆవశ్యకత విద్య ప్రాముఖ్యత తెలియజేస్తూ మహిళలు తమ కాళ్ళపై తాము ఆర్థికంగా నిలబడాలని విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని అన్నారు మహిళల రక్షణకు షీ.టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు విద్యార్థినులను వేధింపులకు గురి చేసిన ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో కళాశాలలో బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ.టీం.పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670312 కు లేదా డయాల్ 100కు కాల్ చేయాలన్నారు సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచ బడుతాయాని తెలిపారు అలాగే వేధింపుల రకాలు షి.టీం ను అప్రోచ్ అయ్యే విధానంను గురించి తెలియజేశారు విద్యా ఆవశ్యకత గురించి తెలియజేసి బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి పొక్సో కేసుల నమోదు శిక్షల గురించి వివరించారు మహిళలు బాలికలు సురక్షితంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాం మోహన్ రావు షి టీమ్ సభ్యులు శేషన్న దివ్యవాణి హన్మంతు అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు జిల్లా పోలీస్ కార్యాలయం జోగులాంబ గద్వాల్ జిల్లా




# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు న్యాయం చేయాలి

**● ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ రాంబాబు నాయక్‌కు అజ్మీర రాందాస్ విజ్ఞప్తి**



**హైదరాబాద్, మార్చి 21 (అక్షర వేదం) :** తెలంగాణా పోలీస్ గృహ నిర్మాణ సంస్థలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ రాంబాబు నాయక్ కు విజ్ఞప్తి చేసినట్లు తెలంగాణా రాష్ట్ర పోలీస్ గృహ సంస్థ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫౌండర్ అజ్మీరా రాందాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రలో రిటైర్డ్ అయిన 70 ఏళ్ల ఆర్.సి కుమార్ గవర్నమెంట్ అప్రూవల్ లేకుండా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో రూ.2.50 లక్షల జీతం తీసుకుంటూ గవర్నమెంట్ జీవోకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఆర్.సి కుమార్ పై సమగ్ర విచారణ జరిపించి విధుల్లోంచి తొలగించలన్నారు. అలాగే పోలీస్ గృహ సంస్థలో 30 సం.లు పనిచేస్తున్న రెగ్యులర్ ఎంప్లాయ్ ని ఆర్.సీ కుమార్ పోస్టులో జనరల్ మేనేజర్ ప్రమోషన్ కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఎస్సీ ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై కక్షగట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఒక డిప్యూటి ఈఈ ఎలక్ట్రికల్ పోస్ట్ సాంక్షన్ లేకుండా కూడా క్వాలిటీ కంట్రోల్ లోకి వేయడం జరిగిందన్నారు. ఒక ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రెగ్యులర్ ప్రమోషన్ రాకుండా అడ్డు పడుతున్నాడన్నారు. ఒక ఎస్టీ ఈఈ ని సూపరింటెండెంట్ ఇంజినీర్ ప్రమోషన్ రాకుండా అడ్డు పడుతున్నాడని ఆరోపించారు. ఇతను తప్పుడు డిపిసి అప్రూవ్డ్ చేయించి తన వర్గమైన మహిళ డిఈఈ కి ఈమధ్యనే ప్రమోషన్ కల్పించాడన్నారు. హెడ్ ఆఫీస్లో పనిచేసే ఒక మహిళా ఎఓని డివిజన్ ట్రాన్స్ ఫర్ చేశాడని అన్నారు. ఇతని వర్గమైన మహిళా ఉద్యోగిని హెడ్ ఆఫీసులో ట్రాన్స్ ఫర్ చేయడం జరిగినదన్నారు. గవర్నమెంట్ జీవో ప్రకారం గౌరవ వేతనం రూ.50 వేలు లేదా రూ.35 వేలు ఇవ్వాలి, కానీ తన జీతం రూ.2.50 లక్షలకు పెంచుకున్నాడని ఆరోపించారు. రెండు సం.లు తెలంగాణా పోలీస్ గృహ సంస్థలో పనిచేసే విధంగా తన ఆర్డర్ తనే తీసుకున్నాడన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుద్యోగ యువతకు చిక్కులు

**● రేషన్ కార్డ్ లేకపోవడంతో అర్హత కోల్పోతున్న యువత ప్రభుత్వం తక్షణమే స్పందించి నిబంధనలు మార్చాలి**



**అక్షర వేదం/గద్వాల:** కొండాపురం గాజుల కృష్ణ రెడ్డి కేటిదొడ్డి మండల బి.ఆర్.ఎస్ నాయకులు గద్వాల నియోజకవర్గం రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుద్యోగ యువతకు చిక్కులు పేడుతున్నారు అని గాజుల కృష్ణ రెడ్డి అన్నారు కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు రాక పెళ్లిళ్లు జరిగి వేరుగా నివాసం ఉంటున్న ఎందరో యువకులు ఇంకా తల్లిదండ్రులు రేషన్ కార్డులోనే కొనసాగుతూ వచ్చారు కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతో నిబంధనలు ప్రకారం పాత రేషన్ కార్డులు డిలీట్ అయితేనే కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకునే పరిస్థితి ఉండడంతో పలువురు యువకులు డిలీట్ ఆప్షన్ ద్వారా పాత రేషన్ కార్డులు డిలీట్ అయ్యారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యువతకు చేయూత అందించేందుకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తీసుకొని వచ్చింది ఎంతో ఆశగా శిక్షణతో పాటుగా సబ్సిడీ రుణాలు లభిస్తాయని ఉపాధి పొందవచ్చు అని ఆశతో ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకోవడానికి మీ సేవా సెంటర్లకు వెళ్తే అక్కడ నిర్వాహకులు వివరాలు నమోదు చేసిన క్రమంలో రేషన్ కార్డ్ ఆప్షన్ వచ్చేసరికి ఇంతకుముందు పాత కార్డు డిలీట్ అయిన కారణంగా ఆ నెంబర్ కొడితే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో యువకలు చాలా మంది నిరుత్సాహ పడుతున్నారువెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని బి.ఆర్.ఎస్ నాయకులు కొండాపురం గాజుల కృష్ణ రెడ్డీ సూచించారు.

# తెలంగాణ బడ్జెట్ పూర్తిగా మోసపూరితమైనది: సునంద్ బండారి జోగులాంబ గద్వాల్ జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు



**అక్షర వేద/గద్వాల:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌ను పరిశీలిస్తే డొల్ల అని తేలిపోయిందని బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బండారి సునంద్ విమర్శించారు బడ్జెట్ తీరును విశ్లేషిస్తే అబద్దాలు అంకెల గారడీ 6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తోందని తెలిపారు ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్‌ను సాధనంగా చేసుకోవడం సిగ్గు చేటన్నారు 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆరోపణ చేశారు ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందన్నారు తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు బడ్జెట్‌లో గొప్పలు చెప్పిన సర్కార్ అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు మహిళలకు రూ.2,500 తులం బంగారం స్కూటీ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ గత బడ్జెట్ లోను ఈ బడ్జెట్‌లోనూ నయాపైసా కేటాయించలేదన్నారు 2 లక్షల ఉద్యోగాల భర్తీ రూ.4 వేల నిరుద్యోగ భ్రుతిపై బడ్జెట్‌లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు అని తెలిపారు ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదని వృద్ధుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసిందని అన్నారు బడ్జెట్ కేటాయింపులకు ఆచరణకు అసలు పొంతనే లేదన్నారు గత 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేస రికి రూ.2 లక్షల కోట్లు కూడా ఖర్చయినా దాఖలాల్లేవని తెలిపారు అబద్దాల్లో అంకెల్లో కోతలు కోయ డంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయిందని విమర్శించారు గత బడ్జెటట్‌లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు అని పేర్కొన్నారు విద్య వైద్య రంగాల కేటాయింపులు దారుణమని రైతుకిచ్చిన హామీలన్నీ ఉత్త ముచ్చటేనని విమర్శించారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15నెలల్లోనే రూ.1.58లక్షల కోట్లు అప్పు తీసుకువచ్చిందన్నారు కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని డిమాండ్ చేశారు.

# అడవుల సంరక్షణపై చైతన్యం పెంపొందించాలి

**- జాతీయ పర్యావరణ వేత్త ప్రొ.కె.పురుషోత్తం రెడ్డి పిలుపు**





**హైదరాబాద్, మార్చి 21 (అక్షర వేదం) :** అడవుల సంరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని జాతీయ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె.పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ), వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ కె.రామ్ గోపాల్ రెడ్డి అధ్యక్షత నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో అంతర్జాతీయ అటవీ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి సలహాదారులు లైన్ డాక్టర్ కోమటిరెడ్డి, టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీలు అడవుల ప్రాముఖ్యతపై వివరించారు. డాక్టర్ ఊహ, టీసీసీ రాష్ట్ర శాఖ కార్యదర్శి హిట్లా ఉదయ శ్రీ, కో-ఆర్డినేటర్ జి.నవీన్ కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అడవుల పరిరక్షణకై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లకార్డులు చేతపట్టి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీని నిర్వహించారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియో జకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగా రావు**

**- మెట్‌పల్లిలో బీసీ బిల్లు ఆమోదం పట్ల కాంగ్రెస్ నేతల సం బరాలు**

**అక్షర వేదం/కోరుట్ల మార్చి 21:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని కల్లో ఇచ్చిన ప్రతి హామీకి తమ ప్ర భుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగా రావు అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోద ముద్ర వేసిన సం దర్భంగా శుక్రవారం కోరుట్ల నియో జకవర్గంలోని మెట్ పల్లి పట్టణం లో కాంగ్రెస్ నేతలు సంబరాలు ని ర్వహించారు. విద్యా, ఉద్యోగ ని యామకాల్లో స్థానిక సంస్థల్లో బీ సీలకు 42 శాతం రిజర్వేషన్ పెం చుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోద ముద్ర పడింది. బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోద ముద్ర పడటం ఎస్సీ వర్గీకరణ ఆ మోద ముద్ర పై పట్ల కాంగ్రెస్ నేత లు హర్షం వ్యక్తం చేశారు. మిఠాయి లు పంచుకొని సంబరాలు చేసుకు న్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు విజ యోత్సవ ర్యాలీ నిర్వహించారు. టపాసులు పేల్చి సంబరాలు జరి పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నే తలు మాట్లాడుతూ తమ ప్రభు త్వం ఇచ్చిన మాటకు కట్టుబడి సీ ఎం రేవంత్ రెడ్డి బీసీలకు రిజర్వేష న్ల పెంపునకు కృషి చేశారని అన్నా రు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెర వేర్చుతున్నందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ అధి కారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని కాంగ్రె స్ నేత రాహుల్ గాంధీ ఆనాడు హామీ ఇచ్చారనితాము బాధ్యతలు చేపట్టగానే 4 ఫిబ్రవరి 2024లో బీసీ కులగణన ప్రక్రియను మొదలు పెట్టామని అన్నారు. బీసీ రిజర్వే షన్లు 37 శాతానికి పెంచాలని గత ప్రభుత్వం గవర్నర్ కు ప్రతిపాదన పంపితే దాన్ని ఉపసంహరించు కుని 42 శాతం పెంచేందుకు కొత్త ప్రతిపాదన పంపిస్తున్నామని తె లిపారు. ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తామని తె లియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్గం గంగాధర్, అల్లూరి మహేందర్ రెడ్డి, మర్రి సహాదేవ్, యామ రాజయ్య, పిప్పెర రాజేష్, ఎండీ రజాక్, పన్నా ల మాధవ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, ప ల్లికొండ ప్రవీణ్, ఎండీ రైసొద్దిన్, వెల్మల శ్రీనివాస్, వకీల్, జెట్టి లక్ష్మణ్ పాల్గొన్నారు.



# బడ్జెట్‌లో మంథనికి మొండిచేయి చూపిన మంత్రి...

- చేసిన వాగ్దానాల నెరవేర్చేందుకు పైసా కేటాయించలే
- 15నెలలైనా కాళేశ్వరం నిర్వాసితులకు పరిహారమేది
- ఇసుక దందా కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును ఆగం చేసిండ్లు
- ఎన్ని ఆటంకాలు ఎదురైన పేదోళ్ల కోసమే మా పోరాటం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**అక్షర వేదం/మంథని:** అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం మంత్రి శ్రీధర్‌బాబుకు కల్పించిన మంథని ప్రజలకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో ఆయన మొండి చేయి చూపించారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో కుటుంబం, బంధువులు లేని మూడు ఓట్లు ఉన్న దుద్దిళ్ల కుటుంబానికి 40ఏండ్లు అవకాశం కల్పించారని, ఈనాటి మంత్రికి ఐదుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన మంథని నియోజకవర్గానికి బడ్జెట్‌లో ఒక్కరూపాయి కేటాయించకపోగా ఈప్రాంత ప్రజలకు మంత్రిగా చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పిస్తామని మాట ఇచ్చారని, కానీ బడ్జెట్‌లో మాత్రం కేటాయింపులు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ప్రసిద్దిగాంచిన పుణ్యక్షేత్రం, అనేక ఔషదమూలికలు లభించే రామగిరి ఖిల్లాను అభివృద్ధి చేస్తానని, ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని మెడికల్ కళాశాల తీసుకువస్తానని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం రాగా సీఎం రేవంత్‌రెడ్డి తన నియోకవర్గానికి మెడికల్‌కళాశాల తీసుకువెళ్లాడే కానీ ఆయన పక్కనే కూర్చుండే మంత్రి మాత్రం తన నియోజకవర్గానికి మెడికల్‌కళాశాలను మంజూరీచేయించలేక పోయారని ఎద్దేవా చేశారు. పోతారం లిఫ్ట్ అయితే ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందుతుందనే ఆలోచనతో ఆనాడు సింగరేణి అధికారులతో మాట్లాడటం జరిగిందని, ఆనాడు ప్రతిపాదనలు కూడా చేశామని ఆయనగుర్తు చేశారు.కానీ మంత్రిగా పోతారం లిఫ్ట్ గురించి ఊసే ఎత్తకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చిన్న కాళేశ్వరంను ఏడాదిలోగా పూర్తి చేస్తామని మంత్రి హోదాలో మాట్లాడి ఇప్పటి వరకు ప్రతిపాదనలు చేయకపోగా ఒక్క ఎకరం భూమి కూడా సేకరణ చేయలేదన్నారు.ఎమ్మెల్యేగా మంత్రిగా పదవులను వాడుకుంటున్నాడే తప్ప ఈ నియోజకవర్గంలో 80శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ, అగ్రవర్ణాల్లోని పేదల గురించి ఆలోచన చేయడం లేదని, వారి సంక్షేమానికి బడ్జెట్‌లో రూపాయి కేటాయించలేదని విమర్శించారు. బీడు భూములను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టును కావాలనే బదనాం చేసి నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేశారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పక్కనే ఉండే మంత్రి వంత పాడకుండా ఈ ప్రాంత రైతుల గురించి ఆలోచన చేస్తే కాళేశ్వరం ప్రాజెక్టు ఎడారిగా మారేది కాదన్నారు. కేవలం ఇసుక దందాను కొనసాగించుకోవడానికే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని అన్నారు. అయితే ఇటీవల నీటి పారుదల శాఖ మంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు సేఫ్ అని ప్రకటించారని, అయితే కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎవరి మాటలు నమ్మాలో అర్థం కావడం లేదన్నారు. ఒకవైపు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి స్వయంగా తమకు అప్పు పుట్టడం లేదని, తమను ఎవరూ నమ్మడం లేదంటూ మాట్లాడిన తీరు రాష్ట్ర పరువు పోయిందని ఆయన అన్నారు. అంతేకాకుండా అసెంబ్లీ సాక్షిగా మీడియాపై అక్కసు వెల్లబోసుకున్న ముఖ్యమంత్రి బట్టలూడదీసి కొడుతానని మాట్లాడుతుంటే మంథనిలోమాత్రం మంత్రి ప్రెస్‌క్లబ్‌లను ఏర్పాటు చేయిస్తున్నాడని, దేశంలో ప్రెస్‌క్లబ్‌లకు పార్టీలను అంటగట్టిన చరిత్ర మంత్రికే దక్కిందన్నారు. మంథని ఎమ్మెల్యే ఎప్పుడు అదికారంలో ఉంటే అప్పుడు కొత్త పద్దతులను చూపించే అలవాటు నాటి నుంచే ఉందన్నారు. ఆనాడు మంత్రి తండ్రి సైతం ప్రజలను హింస ఏవిధంగా పెట్టాలే, నక్సల్స్ పేరుమీద ఎలా మట్టుబెట్టాలనే కొత్త పద్దతులు అవలంబిస్తే ఈనాడు మంత్రి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిపై దేశ ద్రోహం కేసులు ఎలా పెట్టాలని చూశాడన్నారు. మనలోమనకు వైషమ్యాలు పెంచి దాన్ని వాడుకుని గొప్పగా వర్ధల్లాలనే చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఐటీ మంత్రిగా పది మందికైనా ఉద్యోగాలు ఇప్పించాలని అడుగుతూనే ఉన్నామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఒక్క కుటుంబానికి ఇన్నేండ్ల అవకాశం కల్పిస్తే కనీసం ప్రజల కోసం ఏదైనా చేయాలనే ఆలోచన చేయకపోవడం బాధాకరమన్నారు. రెండుసార్లు మంత్రిగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మంథని ప్రాంత అబివృద్ధికి ఒక్కరూపాయి కేటాయించకపోవడం ఈ ప్రాంత ప్రజలపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆనాలోచిత విధానాలతో గోదావరి, మానేరు తీర ప్రాంతాల్లోని పంటలకు నీళ్లు లేక ఎండిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు.బీద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్ని ఆటంకాలు సృష్టించినా ప్రజల పక్షానే ఉంటూ పోరాటం చేస్తామన్నారు. అనంతరం మంథని పట్టణంలోని రాజాగృహ లో మంథని నియోజకవర్గంలోని అన్ని మండల నాయకులతో 23న కరీంనగర్ లో జరిగే భీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సమావేశం గురించి నాయకులకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దిశా నిర్దేశం చేశారు

# తల్లిదండ్రుల వేధింపులతో కొడుకు ఆత్మహత్యాయత్నం....

- కొడుకుపై తల్లితండ్రి,బావ మూకుమ్మడి దాడి..
- మీకు ఎలాంటి భాగం ఇవ్వబోమని చెప్పినందుకు...
- మనస్తాపం చెంది యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం...
- చికిత్స కొరకు కర్నూల్ ఆసుపత్రికి తరలింపు...
- అల్వాల్ పాడు గ్రామంలో చోటు చేసుకున్న ఘటన...



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** మండలంలోని తండ్రి వేధింపులు భరించలేక తండ్రికి మద్దతుగా నిలిచి తండ్రితో కలిసి బావ దాడి చేయడంతో అవమానం భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన ధరూర్ మండలం అల్వాల్ పాడు గ్రామంలో చోటు చేసుకుంది.అల్వాల్ పాడు గ్రామానికి చెందిన కుర్వ గోవర్ధన్ అనే యువకుడిని తల్లిదండ్రుల అంజనమ్మ,బజారన్న అనే వీరు పెద్ద కుమారుడైన కుర్వ గోవర్ధన్ మరియు భార్యకు ఎలాంటి భాగం ఇవ్వబోమని నిత్యం తరచూ వరకట్నం వేధింపుల కారణంతో ఇంట్లో సూటి పోటి మాటలతో తరచూ వేధిస్తుండడంతో పలుమార్లు గ్రామ పెద్ద మనుషులు ఆధ్వర్యంలో పంచాయితీ జరిగినా కూడా వారిలో ఎలాంటి మార్పులు రాలేదు.మీకు ఎలాంటి భాగం ఇవ్వబోమని తండ్రి బజారన్న తల్లి అంజనమ్మ హెచ్చరించగా, మా దంపతుల ఇద్దరినీ సఖ్యంగా ఉండనీయకుండా తరచూ వేధింపులకు గురి చేస్తున్నారని బాధితుడు తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యానికి పాల్పడ్డాడు. అయితే 2 నెలల క్రితం మీరు ఇంట్లో వుండటానికి వీలు లేదని తల్లిదండ్రులు 2 రోజులు పాటు ఇంటికి తాళం వేసి గోవర్ధన్ ను మరియు భార్యను బయటకు గెంటేయగా మరోసారి గ్రామ పెద్దలు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయితే తనకు రావాల్సిన భాగం (గొర్లు) తనకు ఇవ్వకుండా ఇందులో నీకు ఎలాంటి హక్కు లేదని తేల్చి చెబుతున్నారని, మాకు ఎలాంటి అప్పు లేకున్నా తనకు తెలియకుండా తన భాగానికి రావాల్సిన గొర్లను ఇతరులకు అమ్మకానికి పెట్టారని, మా ఇంట్లో ఇంకా పంచాయితీ తెగలేదు అప్పుడే ఎందుకు తీసుకువెళ్తున్నారని, గొర్ల వాహనంతో పాటు గొర్ల వ్యాపారస్తులను అడ్డగించగా, అల్వాల్ పాడు గ్రామానికి చెందిన గోవర్ధన్ తల్లి ఆంజనమ్మ మరియు తండ్రి బజారన్నతో పాటు తన చెల్లెలు భర్త అయిన కొండపల్లె జోగిని అనిల్ అనే వీరు ముగ్గురు కలసి మాటమాట పెరిగి గొడవ పడటంతో తన ఒంటిపై ఉన్న దుస్తులను చించివేసి అందరూ చూస్తుండగానే మూకుమ్మడిగా దాడి చేయడంతో అవమానం భరించలేక గోవర్ధన్ సమయంలో ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నంకు పాల్పడ్డారు. గమనించిన స్థానికులు వెంటనే గోవర్ధన్ ను గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో కర్నూలు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మీకు ఎలాంటి భాగం ఇవ్వబోమని నన్ను మా పుట్టింటి నుండి వరకట్నం తీసుకురావాలని మా అత్త అంజనమ్మ, మామ బజారన్న సూటి పోటి మాటలతో తీవ్రంగా వేధిస్తున్నారని, అలాగే మా భర్త గోవర్ధన్ పై వారి బావ కొండపల్లె జోగిని అనిల్ దాడి చేయడంతో మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి కారణమైన అంజనమ్మ, బజారన్న, కొండపల్లె జోగిని పై చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని భార్య (సునీత)మంజుల కోరారు.

# గద్వాల రాజుల కాలం నాటి సంస్థానా దిశలకు చెందిన కొత్త భావి కబ్జాలకి గురి కాకుండా కాపాడాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతి



**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రాజుల కాలం నాటి చరిత్రత్మకమైన కొత్త బావి కట్టడాలను కబ్జా బకాసురుల నుండి కాపాడుకుందాం గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా రాజుల కాలం నాటి సంస్థానాదిశులకు చెందిన కొత్త బావినీ సంరక్షించాల్సిన బాధ్యత అందరిది అన్య క్రాంతంనికి గురైన ఇ బావిని తమ ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ అనుమతి లేకుండా బావి చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించ తలపెట్టిన సందర్భంలో గతంలో మున్సిపల్ కమిషనర్ కి జనవరి మాసంలో కలెక్టర్ దృష్టికి తీసుకొని పోగా నేటి వరకు ఎటువంటి ప్రభుత్వ పరంగా కార్యాచరణ స్పందించకపోవడం వలన మాజీ మున్సిపాలిటీ చైర్మన్ జి.వేణుగోపాల్ స్థానిక రాజకీయ నాయకుల అండతో బావిని మట్టితో కూల్చడానికి కార్యాచరణ రూపొందించడాని అక్రమ మట్టితో బావిని పూడ్చుచున్నాడు ఇట్టి విషయం ద్వారా తెలియజేస్తూ సంస్థానా దిశల కాలంనాటి కట్టడాలను బావులను పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారన్నారు తక్షణమే రాజుల కాలం నాటి చరిత్రాత్మకమైన కట్టడాలను కబ్జాదారుల నుండి రక్షించాలని అన్నారు లేనిపక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉద్రిక్తం చేస్తామని అన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అక్రమ కట్టడాన్ని నిలిపివేసి బావి చుట్టూ ఫెన్సింగ్ చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు మోహన్ రావు వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శంకర ప్రభాకర్ పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శు భాన్ తెలంగాణ తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజ్ టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ ఏ.ఐ.ఎస్.ఎఫ్.ప్రవిన్ బి.ఆర్.ఎస్ వాల్మీకి కోళ్ల హుస్సేన్ సి.పి.ఐ.రంగన్న పాల్గొనడం జరిగింది.

# పోగొట్టుకున్న మొబైల్‌ను బాధితునికి అప్పజెప్పిన ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు, వారి సిబ్బంది

**అక్షర వేదం/గద్వాల్ నెట్టెంపాడు:** జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండలం, నెట్టెంపాడు గ్రామానికి చెందిన మెకానిక్ పరుష రాముడు కు సంబంధించిన మొబైల్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు పడిపోవడంతో అట్టి ఫోన్ ను ట్రాఫిక్ ఎస్ఐ పెట్రోలింగ్ చేస్తుండగా మొబైల్ ఫోన్ దొరకడంతో పూర్తి వివరాలు తెలుసుకొని బాధితుడు మెకానిక్ పరశురాముడుకు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మరియు వారి సిబ్బంది చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు కి కి, వారి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాడు





# ఉప్పల్‌లో సన్ రైజర్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ ఐపీఎల్ మ్యాచ్

- 2,700 మంది పోలీసులతో భారీ బందోబస్తు
- ఉప్పల్ క్రికెట్ స్టేడియం ప్రెస్ మీట్ లో రాచకొండ సీపీ సుధీర్ బాబు
- బ్లాక్‌లో టిక్కెట్లు విక్రయిస్తే కఠిన చర్యలు

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, ఉప్పల్, మార్చి 21:** ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్ నేషనల్ స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే హైదరాబాద్ సన్ రైజర్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేసినట్టు రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన 2,700 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉప్పల్ స్టేడియం 39,000 మంది సిట్టింగ్ సామర్థ్యం ఉందని, స్టేడియం పరిసరాల ప్రాంతాల్లో 450 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మ్యాచ్ ముగిసిన అనంతరం ప్రజలు పోలీసులు సూచించిన మార్గంలోనే వెళ్లాలన్నారు.ఎవరైనా బ్లాక్ లో టిక్కెట్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీసీటీవీ కెమెరాలతో నిఘా పెట్టినట్లు ఆయన తెలిపారు. మ్యాచ్ మధ్యలో ఎవరు స్టేడియంలోకి రావద్దని సూచించారు. వాహనాల పార్కింగ్ కు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. బస్సులు, మెట్రో రైళ్ల సమయాల్లో మార్పులు చేశామని సీపీ తెలిపారు.స్టేడియంలోకి లాప్ టాప్స్, బ్యానర్స్, వాటర్ బాటిల్స్, కెమెరాలు, సిగరెట్లు, ఎలక్ట్రానిక్ ఐటమ్స్, హెల్మెట్స్, బ్యాగ్స్, బయటఫుడ్, నిషేధమని సీపీ తెలిపారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**అక్షర వేదం/మహబూబ్నగర్:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ పట్టణం లోని జేజేఆర్ ఫంక్షన్ హాలు లో ప్రముఖ వ్యాపారవేత్త జాఫర్ ఉల్లా సిద్దిక్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను ఆయన కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిథున్ రెడ్డి , ఎన్పీ వెంకటేష్ , మారేపల్లి సురేందర్ రెడ్డి , మక్సూద్ , సదర్ ఖాజీ , గౌస్ మోయిద్దీన్, జాకీర్ , జాబేర్, రఫీక్ పటేల్ ,మొయిన్ అలీ , ఎంఐఎం జవీర్ , తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ఎఫ్ చెక్కును అందజేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**అక్షర వేదం/వనపర్తి:** హైదరాబాద్ షేర్ లింగంపల్లి కి చెందిన సాత్విక్ కీ 60,000/-రూ.ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నారెడ్డి అందజేశారు.



## పదవ తరగతి పరీక్షలకు వంద శాతం విద్యార్థులు హాజరు



**అక్షర వేదం/మంథని: మార్చి21:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు శుక్రవారం రోజున ప్రారంభమయ్యాయి. మంథని లో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మంథని మండల కేంద్రంలో గురుకుల సంక్షేమ బాలుర పాఠశాల,కళాశాలలో ఒక కేంద్రం చైతన్యపురి కాలనీలోని జిల్లా పరిషత్ హై స్కూల్ బాలుర కేంద్రంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గురుకుల పాఠశాలలో 257 మంది విద్యార్థులకు 257 మంది విద్యార్థులు, జెడ్పిహెచ్ఎస్ బాలురలో 197 మంది విద్యార్థులకు 197 మంది విద్యార్థులు హాజరయ్యారనీ మండల విద్యాధికారి మండల లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇంటి వద్దకే భద్రాద్రి శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

- పరకాల డిపో మేనేజర్ రవిచందర్

**అక్షర వేదం/పరకాల, మార్చి 21:** శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో వచ్చే ఏప్రిల్ 6వ తేదీన జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ కోటిగోటి తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే డెలివరీ చేయనున్నట్లు పరకాల డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. శుక్రవారం పరకాల డిపోలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కొంగు బంగారంగా కోర్కెలు తీర్చే ఆదర్శ మూర్తుల శ్రీ రామ నవమి నాడు జరిగే కళ్యాణ తలంబ్రాల కోసం భక్తులు ముందుగా బుకింగ్ చేసుకోవాలని కోరారు. పరకాల బస్టాండ్ లోని టి.జి.యస్. ఆర్.టి.సి లాజిస్టిక్ కౌంటర్ లో బుకింగ్ సౌకర్యం కలదని తెలియజేశారు. ఒక్క తలంబ్రాల ప్యాకెట్ ధర రూ.151 గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అందులో రెండు ముత్యాలు కూడా ఉంటాయని వెల్లడించారు. మరిన్ని వివరాలకు 9154298764, 8801048382 నంబర్లను సంప్రదించాలని కోరారు. స్వామి వారి కళ్యాణం అనంతరం కార్గో ఏజెంట్ ద్వారా తలంబ్రాలను భక్తుల ఇంటికి చేరవేస్తామని పేర్కొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరం: మండల అధ్యక్షులు నిమ్మ రమేష్

**అక్షర వేదం/టేక్మాల్, మార్చి 21:** కళ్యాణ లక్ష్మి /. సీఎం సహాయనిధి చెక్కులు నిరుపేదల పాలిట వరం లాంటిదని టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్. సీనియర్ నాయకులు మాన్ కిషన్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 10 లక్షల 14 వేల 500 ల విలువగల సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు. అదేవిధంగా 25 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి. షాది ముబారక్. ద్వారా మంజూరైన 25 లక్షల 02 వేల 900 ల పిలువ గల చెక్కులను తహసిల్దార్ తులసీరామ్. ఆర్ ఐ సాయి శ్రీకాంత్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్. సీనియర్ నాయకులు మాన్ కిషన్. జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ. మల్లారెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి. భక్తుల కిషోర్. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ రెడ్డి. యువజన మండల అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్. డైరెక్టర్లు నరసింహారెడ్డి. పాపయ్య. రాజేష్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వంశీకృష్ణ

**అక్షర వేదం /గంగాధర, మార్చి 21:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా జి. వంశీకృష్ణ శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలు అలవాటు కాకుండా తల్లిదండ్రులు గమనించాలని కోరినారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదము అక్రమ మాధ్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై జి. వంశీకృష్ణ కు శుభాకాంక్షలు తెలిపినారు



## ఘనంగా నిర్వహించిన కామ్రేడ్ జాటోత్ ఠాను నాయక్ వర్ధంతి

- (టిజియస్ )తెలంగాణ గిరిజన సంఘం



**అక్షర వేదం/మరిపెడ:** ఈరోజు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మరిపెడ మండలంలోని గుండె పుడి తండాలో కామ్రేడ్ జాటోత్ ఠాను నాయక్ గారి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం మండల నాయకులు బానోత్ రాజేష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ నేటి యువత ఠాను నాయక్ స్ఫూర్తితో ఉద్యమాలలో పాల్గొని గిరిజనుల హక్కుల కోసం,ప్రజా వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టే విధంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, భూస్వాములు, పెత్తందారుల దౌర్జన్యాలు,ఆగడాలకు వ్యతిరేకంగా విరోచిత పోరాటం చేసి భూస్వాములు దొరలకు గడగడ లాడించిన పోరాట యోధుడు ఠాను నాయక్ గారు అని అన్నారు. విసునూరు రామచంద్రారెడ్డి గుండాలను, నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాటం చేసిన గిరిజన ముద్దుబిడ్డ ఠాను నాయక్ గారు అని కొనియాడారు. ఠాను నాయక్ గారి స్ఫూర్తితో మరిన్ని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు %ణ%.రమేష్ నాయక్,%+%.శంకర్ నాయక్,బి.రాజ కుమార్,%దీ%. అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎంఎస్ కార్యాలయంలో భగవద్గీత పారాయణం పోస్టర్ ఆవిష్కరణ



**అక్షర వేదం /8 ఇంక్లైన్ కాలనీ:** సనాతన ధర్మప్రచార సమితి ఆధ్వర్యంలో మంథనిలో 5000మంది భక్తులతో జరిగే సామూహిక గీతా పారాయణంలో హిందూ బంధువులందరు పాల్గొని విజయవంతం చేయాలని 8వ కాలనీ బి ఎం ఎస్ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. భగవద్గీత వ్యవస్థాపకులు మంతెన శ్రీనివాస్ మాట్లాడుతూ... భగవద్గీత పారాయణం చేయడం ఎన్నో జన్మల్పుతం అని భగవద్గీత చదవడం వలన జీవనశైలో మార్పు జరుగుతుందని ప్రతి ఇంటిలో భగవద్గీత ఉండాలని ప్రతి హిందువు భగవద్గీత చదవాలని యాగాలు హెూమాలు చేసిన ఫలితం ఏదైతే ఉందో భగవద్గీత పారాయణం విన్న చదివిన అంతే కలుగుతుందని ఎనిమిదవ కాలనీ నుండి హిందూ బంధువులు కులమతాలకు అతీతంగా పారాయణంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నామని అన్నారు అనంతరం భగవద్గీతపారాయణం పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మంతెన శ్రీనివాస్,విక్రమసింహారావ్,కృష్ణమూర్తి, అశోక్,ఆవుల రాజేష్ యాదవ్,ముత్యాల బాలయ్య,మూకిరి రాజు,ఆకుల శశికుమార్, దాసరి శ్రీనివాస్,మారేపల్లి శ్రీనివాస్, ఐలవేని అనిల్ కుమార్,అంకం కుమార్,ఆకుల కుమార్ గౌడ్,నాగుల మల్యాల రాజమోగిలి,హనుమాన్ దేవాలయ పూజారి సుమంత్ లు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

- వర్గీకరణ సాధించిన ఘనత మంద కృష్ణ మాదిగదే..
- ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ



**అక్షర వేదం /హనుమకొండ, మార్చి 21:** ఎస్సీల వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులది మాదిగ జాతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసి పోరాటాన్ని నడిపిన మాదిగ జాతి నాయకుడు మంద కృష్ణ మాదిగదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు. మొన్న ఎస్సీల వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా ఈరోజు లష్కర్ సింగారంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొక్క రాజేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన విజయోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ.. 1994 లో ఎస్సీల వర్గీకరణ కోసం రిజర్వేషన్లలో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావాల్సిన రిజర్వేషన్ వాటా కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పాటైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మాదిగలు చేస్తున్న పోరాటంలో పొన్నాల సురేందర్ మాదిగ నుండి మొదలు కుంటే భారతి మాదిగ వరకు ఎంతోమంది మాదిగ బిడ్డలు వర్గీకరణ కావాలని ఆత్మ బలిదానాలు చేసుకున్నారని అలాంటి మాదిగ అమరవీరులకు ఈరోజు వర్గీకరణ అయినందుకు వారికి ఘనమైన నివాళులు అర్పించి అనంతరం మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మాట్లాడుతూ.. ఈ వర్గీకరణ విజయం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు సాధించుకున్న విజయమని ఇందులో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదని కేవలం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి అసెంబ్లీలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించిందని అన్నారు. ఎస్సీల వర్గీకరణ కోసం మాదిగ జాతి 30 సంవత్సరాల పైగా అలుపెరుగకుండా పోరాటం చేసిందని , ప్రాణ త్యాగం చేశారని లాఠీ దెబ్బలు తిన్నారని ఎంతోమంది మీద కేసులు అయితే జైల్ల పాలు అయ్యారని మరియు ఎమ్మార్పీఎస్ మీద మందకృష్ణ మాదిగ మీద పాలకులు ఎంత కుట్రలు చేసినా కూడా అన్నిటిని తట్టుకొని ఈరోజు విజయం సాధించామని ఈ విజయానికి సహాయ సహకారాలు అందించిన ప్రధానమంత్రి మోడీ మొదలుకుంటే ఎమ్మార్పీఎస్ కు మద్దతుగా నిలిచిన యావత్తు సమాజానికి మరియు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సభలకు సమావేశాలకు వచ్చిన ప్రతి మాదిగ బిడ్డకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మాదిగ జాతి పక్షాన మంద కృష్ణ మాదిగ పక్షాన చేతులెత్తి నమస్కరిస్తున్నామని కృతజ్ఞతలు చెప్తున్నామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు ఎర్ర వరదరాజు మాదిగ, అధ్యక్షులు ఎర్ర రాము మాదిగ, డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు ఆల్వాల ఎల్లేశ్ మాదిగ , సిపిఎం నాయకులు దామెర సుదర్శన్ మాదిగ, ఎర్ర అశోక్ మాదిగ,అల్వాల కోటేష్ మాదిగ,నద్దునూరి సురేంద్ర మాదిగ,కిన్నెర సాగర్ మాదిగ,ఎర్ర నవీన్ మాదిగ,మునిగాల సుధాకర్ మాదిగ,ఆలువల విజయ మాదిగ,నమ్మక్ పాషా, పాల్గొన్నారు.

## నూతనంగా మంజూరైన ఉద్యోగాల స్థానంలో మమ్మల్ని తీసుకోండి

- టైపిస్ట్- కమ్- కంప్యూటర్ ఆపరేటర్స్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రెవిన్యూ శాఖ మహబూబాబాద్ జిల్లా ""ఆగిన మా జీతాలు ఇప్పించండి"



**అక్షర వేదం/మహబూబాబాద్:** జిల్లా కలెక్టర్ మహబూబాబాబాద్ కి నమస్కరించి వ్రాయునది ఏమనగావిషయం: మేము అనగా మన జిల్లా లోని వివిధ రెవిన్యూ కార్యాలయములో ఔట్ సోర్సింగ్ ద్వారా పనిచేసిన (13) మంది 'టైపిస్ట్-కమ్- కంప్యూటర్ ఆపరేటర్స్" లము, మాకు (15) నెలలుగా రావలసిన జీతభత్యాలు ఇప్పించుట గురించి మరియు మళ్ళీ సి.సి. ఎల్.ఎ, జి.ఓ. ప్రకారం కొత్తగా మంజూరైన ఉద్యోగాలలో మమ్ములను కొనసాగించాలి అని కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగింది.నిర్దేశం: ప్రిన్సిపల్ సెక్రటరీ, జి.ఓ. ఆర్.టి.నెం. 133, తేది: 06-03.2025 విషయం మహబూబాబాద్ జిల్లా రెవిన్యూ శాఖలో వివిద మండలములలోని రెవెన్యూ కార్యాలయములలో ఔట్ సోర్సింగ్ ద్వారా పనిచేసిన టైపిస్ట్- కమ్-కంప్యూటర్ ఆపరేటర్స్ సిబ్బందిమి, మమ్ములను నూతనంగా ఏర్పడిన మండలముల యందు "టైపిస్ట్- కమ్-కంప్యూటర్ ఆపరేటర్స్" గా ఔట్ సోర్సింగ్ ద్వారా నవంబర్ 2017 లో తీసుకున్నారు. అప్పటి నుండి (10) మాసములు అనగా డిసెంబర్ 2017 నుండి సెప్టెంబర్ 2018 వరకు జీతాలు సక్రమముగా ఇచ్చారు. కానీ ఆ తరువాత (15) మాసములుగా అనగా అక్టోబర్ 2018 నుండి డిసెంబర్ -2019 జీతాబత్యాలు ఇవ్వలేదు. మా జీతాలకు సంబందించిన ఫైల్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ నందు అప్రూవల్ కాలేదు. మీరు ఇక మీదట అనగా 01-01-2020 నుంచి బడ్జెట్ ఫైల్ అప్రూవ్ అయ్యేదాకా ఆఫీస్ లకి రావద్దు అని ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా మాకు లేఖలను పంపించారు. మేము ఎన్నోసార్లు జిల్లా కలక్టర్ కి, గవర్నమెంట్ అధికారులకు ,మంత్రులకు విన్నవించుకున్నా ఇలాంటి ప్రయోజనం లేకపోయింది. మరియు ఈ నూతన సంవత్సరంలో రాష్ట్ర గవర్నమెంటు కొత్త ఉద్యోగాలు మంజూరు చేసిన సందర్భంగా పైనిర్దేశం ప్రకారం గా ప్రిన్సిపల్ సెక్రటరీ రాష్ట్రం లో (330) కంప్యూటర్ ఆపరేటర్ లు ఔట్సోర్సింగ్ పద్ధతిలో మంజూరు చేసినారు. మన జిల్లాలో (10) కంప్యూటర్ ఆపరేటర్స్ పోస్టులు మంజురి అయినవి మిగితా జిల్లాలో మా స్థానంలోను ఉన్న వారికి పైన తెలిపిన జీవో ప్రకారం సీసీఎల్ఏ కు పతిపాదనలు పంపిస్తున్నారు. కావున, తమరు స్పందించి మాకు కొత్తగా మంజూరి అయిన కంప్యూటర్ ఆపరేటర్ స్థానంలో తిరిగి ఉద్యోగాలను ఇప్పించట గురించి జీవో ప్రకారం సీసీఎల్ఏకు పతిపాదనలు పంపించి మా కుటుంబాలను ఆదుకోగలరని మిమ్మల్ని కోరుతున్నాము.

## ప్రజా గొంతుకై ఉండాలి

- బడుగు బలైన వర్గాల సమస్యలను మండలి దృష్టికి తీసుకెళ్లాలి
- నూతన ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌కు ఘనంగా సన్మానం
- గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్..





**అక్షర వేదం,హైదరాబాద్:** శాసన మండలిలో ప్రజా ప్రభుత్వానికి అండగా ఉంటూనే ప్రజా గొంతుకై ఉండాలని గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకట చౌహన్ కోరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తరఫున నూతనంగా ఎమ్మెల్సీలుగా ఎన్నికైన అద్దంకి దయాకర్,కేతావత్ శంకర్ నాయక్ లను గిరిజన శక్తి అధ్యక్షుడు డాక్టర్ వెంకటేష్ చౌహన్ శుక్రవారం కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం డాక్టర్ వెంకటేష్ చౌహన్ మాట్లాడుతూ అద్దంకి దయాకర్ తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన నాయకుడని కొనియాడారు. జాతుల హక్కుల కోసం పోరాడే నాయకుడని, పదేళ్లు ప్రతి పక్షంలో ఉంటూ వివిధ ఛానల్స్ వేదికగా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ పోరాడారని తెలిపారు.అలాంటి పోరాట స్ఫూర్తి కలిగిన ఆయనను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా మండలికి పంపడం సబ్బండ తెలంగాణ ప్రజలు గర్వించదగిన విషయమన్నారు. అలానే ఎమ్మెల్సీ కెతావత్ శంకర్ నాయక్ 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించిన వ్యక్తి అని అన్నారు. యూత్ కాంగ్రెస్ నుండి అంచెలంచెలుగా ఎదిగి జనరల్ స్థానంలో జడ్పిటిసి, రెండుసార్లు ఎంపీపీగా గెలిచారని గుర్తు చేశారు. బీసీ బిడ్డగా తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన విజయశాంతి ని ఎమ్మెల్సీ గా నియమించడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని మరోసారి రుజువు అయిందన్నారు. అనేక సమస్యలను మండలి దృష్టికి తీసుకెళ్లి బడుగు బలహీన దళిత గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## మంథనిలో షీటీం అవగాహన సదస్సు



**అక్షర వేదం/మంథని: మార్చి 21:** రామగుండం సిపి ఆదేశాల మేరకు మంథని లోని అలోక్ హై స్కూల్ లో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత,ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్,ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు స్నేహలత, మౌనిక, సురేష్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..